# ‘ఫాదర్ ఆఫ్ చన్నపట్న టాయ్స్’ అని ఎవరిని పిలుస్తారు?

**నవంబర్ 5 తరువాయి...**

**24. భారతీయ పెయింటింగ్‌లకు సంబంధించి కింది జతలను పరిగణించండి.**

| పెయింటింగ్ | రాష్ట్రం |
|---|---|
| 1. లాంజియా సౌరా | ఒడిశా |
| 2. వర్లీ | మహారాష్ట్ర |
| 3. మధుబని | బీహార్ |

**పై జతల్లో ఎన్ని సరిగ్గా సరిపోలాయి?**
ఎ) ఒక జత బి) రెండు జతలు
సి) మొత్తం మూడు జతలు
డి) ఏవీ లేవు

**సమాధానం:** సి) అన్ని జతలు సరిగా సరిపోలాయి.

**వివరణ:** లాంజియా సౌరా పెయింటింగ్
- ఈ పెయింటింగ్‌ను ఇడిటల్ అని కూడా పిలుస్తారు. ఇది ఒడిశాలోని లాంజియా సౌరా కమ్యూనిటీకి చెందింది.
- ఈ పెయింటింగ్స్‌లో ఆదివాసీ మానవులు, చెట్లు, జంతువులు, పక్షులు, సూర్యుడు, చంద్రుడు వంటి అంశాలు ఉంటాయి. ఇవి కిమ్సన్-మెరూన్ బ్యాక్‌గ్రౌండ్‌పై తెల్లని పెయింటింగ్‌లు.

**మధుబని పెయింటింగ్స్**
- ఈ ముదురు రంగుల మధుబని పెయింటింగ్‌లు వాటి జ్యామితీయ నమూనాల ద్వారా వర్గీకరించబడ్డాయి. బీహార్‌లోని మధుబని జిల్లాలో విస్తృతంగా ఆచరణలో ఉన్నాయి.

**వర్లీ పెయింటింగ్స్**
- వర్లీ పెయింటింగ్ అనేది మహారాష్ట్రలోని ఉత్తర సహ్యాద్రి శ్రేణికి చెందిన గిరిజనులు ఎక్కువగా రూపొందించిన గిరిజన కళ.

**25. కింది జతలను పరిగణించండి.**

| బొమ్మలు | రాష్ట్రం |
|---|---|
| 1. గలార్ పుతుల్ | ఆంధ్రప్రదేశ్ |
| 2. తిగ్గా డింగ్లా | గుజరాత్ |
| 3. ఏటికొప్పాక బొమ్మలు | తమిళనాడు |

**పై జతల్లో ఎన్ని సరిగా సరిపోలాయి?**
ఎ) ఒక జత బి) రెండు జతలు
సి) మొత్తం మూడు జతలు డి) ఏవీ లేవు

**సమాధానం:** (ఎ) 1, 3 జతలు సరిగా సరిపోలలేదు.

**వివరణ:** ప్రముఖ భారతీయ సంప్రదాయ బొమ్మలు
**పశ్చిమ బెంగాల్:** గలార్ పుతుల్, బాబు పుతుల్
**గుజరాత్:** తిగ్గా డింగ్లా **పంజాబ్:** చంకనా, ఘుగ్గు, హంద్వాయ్..
**మహారాష్ట్ర:** బతుకాలి మినియేచర్ కిచెన్ సెట్‌లు
**కర్ణాటక:** చన్నపట్న బొమ్మలు,
తమిళనాడు: చొప్పు సామన్



**ఆంధ్రప్రదేశ్:** ఏటికొప్పాక బొమ్మలు
**అదనపు సమాచారం:** చన్నపట్న బొమ్మలు
- చన్నపట్నలో తయారు చేసిన బొమ్మలు ఇప్పుడు అఫ్గానిస్థాన్‌లో పిల్లల విద్యా కార్యకలాపాల్లో భాగమయ్యాయి.
- స్థానిక భాషలో చన్నపట్నాన్ని గూంబేగల ఊరు అని కూడా పిలుస్తారు.
అంటే బొమ్మల పట్టణం.
- చన్నపట్న తాలూకా రామనగర జిల్లా పరిధిలోకి వస్తుంది. ఇది కర్ణాటకలో ఉంది.
- చన్నపట్నం బొమ్మల చరిత్ర టిప్పు సుల్తాన్ కాలం నాటిది. భారతదేశానికి వచ్చి ఇక్కడి కళాకారులకు కళను నేర్పించేలా పర్షియన్లను అతను ప్రోత్సహించాడు.
- బవాస్ మియాన్‌ను ‘ఫాదర్ ఆఫ్ చన్నపట్న టాయ్స్’ అని పిలుస్తారు. స్థానిక కళాకారులకు సహాయం చేయడంలో, క్రాఫ్ట్‌ను మెరుగుపరచడానికి కొత్త సాంకేతికతలను తీసుకురావడంలో అతని నిబద్ధత వల్ల ఈ పేరు లభించింది.
- చన్నపట్నం టాయ్స్‌కు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ లభించింది.

**26. భారతదేశ సాంస్కృతిక వారసత్వం వాటి ప్రాంతాలతో కింది జతలను పరిగణించండి.**

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| 1. దుర్గా పూజ | కోల్‌కతా |
| 2. సంకీర్తన | మిజోరం |
| 3. రమ్మన్ | సిక్కిం హిమాలయాలు |
| 4. చౌ నృత్యం | ఈశాన్య భారతదేశం |

**పై జతలు ఎన్ని సరిగా సరిపోలాయి?**
ఎ) ఒక జత
బి) రెండు జతలు
సి) మూడు జతలు
డి) మొత్తం నాలుగు జతలు

**సమాధానం:** (బి)

**వివరణ:** ప్రసిద్ధ నృత్య రూపం గార్బా దేశం నుంచి యునెస్కో జాబితాలో చోటు సంపాదించిన 15వ సాంస్కృతిక అంశం.
- దేశం నుంచి యునెస్కో జాబితాలో చోటు సంపాదించిన 14 ఇతర అంశాలు
- రాంలీల, యోగా, వేద మంత్రోచ్చారణ, కుటియాట్టం, కేరళ సంస్కృత థియేటర్
- రమ్మన్, గర్వాల్ హిమాలయాల మతపరమైన పండుగ, జానపద కళా రూపం
- ముడియెట్టు అనేది కేరళ జానపద కళా రూపం, నృత్య నాటకం
- కల్బెలియా రాజస్థాన్ జానపద పాటలు, నృత్యాలు
- ఈశాన్య భారతదేశ చౌ నృత్యం, లడఖ్ బౌద్ధ శ్లోకం

**సంకీర్తన :** మణిపూర్ జానపద గానం, డమ్మింగ్, నృత్యం
**నౌరోజ్ :** కుంభమేళా, కోల్‌కతాలో దుర్గా పూజ.

**27. రాజ్య సంక్రమణ సిద్ధాంతానికి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
1. దీన్ని గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌసీ అధికారికం చేశాడు
2. సతారా, ఉదయ్‌పూర్ రాచరిక రాష్ట్రాలు ఈ సిద్ధాంతం ప్రకారం ఈస్టిండియా కంపెనీచే విలీనం చేయబడ్డాయి

**పై స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు

**సమాధానం:** (సి) రెండు ప్రకటనలు సరైనవి

**వివరణ:** రాజ్య సంక్రమణ సిద్ధాంతం
- ఈ సిద్ధాంతం ప్రకారం ఈస్టిండియా కంపెనీ ఆధిపత్యంలో కింద ఉన్న సామంత రాచరిక సంస్థానాల్లో పాలకుడు అసమర్థుడైనా లేదా పుత్ర సంతానం లేకుండా మరణించినా ఆ రాజ్యాలు అప్రమేయంగా ఈస్టిండియా కంపెనీ రాజ్యంలో కలిసిపోతాయి. దీన్ని గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌసీ (1848-1856) అధికారికం చేశాడు.

**విలీన ప్రాంతాలు:** సతారా (1848), సంబల్‌పూర్ (1850), ఉదయ్‌పూర్ (1852), నాగ్‌పూర్ (1853), ఝాన్సీ (1854). చివరగా 1856లో కంపెనీ అవధ్‌ను కూడా స్వాధీనం చేసుకుంది.

**28. కింది జతలను పరిగణించండి.**

| ప్రారంభించిన పాలకుడు | పరిపాలనా విభాగం |
|---|---|
| 1. అల్లావుద్దీన్ ఖిల్జీ | దివాన్-ఇ-రియాసత్ |
| 2. ఫిరోజ్ షా తుగ్లక్ | దివాన్-ఇ-ఖైరాత్ |
| 3. బాల్బన్ | దివాన్-ఇ-ముస్తఖాజ్ |
| 4. మహమ్మద్-బిన్- తుగ్లక్ | దివాన్-ఇ-అమీర్కోహి |

**పై జతల్లో ఎన్ని సరిగా సరిపోలాయి?**
ఎ) ఒక జత బి) రెండు జతలు
సి) మూడు జతలు
డి) మొత్తం నాలుగు జతలు

**సమాధానం:** సి

**వివరణ:** రాజధాని ఆర్థిక వ్యవహారాలను చూసేందుకు అల్లావుద్దీన్ ఖిల్జీ, దివాన్-ఇ-రియాసత్ అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్‌ను నియంత్రించడమే దీని పని. అందువల్ల జత-1 సరిగా సరిపోలింది.
- దివాన్-ఇ-ఖైరాత్ అనేది ఫిరోజ్ షా తుగ్లక్ స్థాపించిన స్వచ్ఛంద సేవా విభాగం. పేద ముస్లిం బాలికలకు వివాహం జరిపించడం, వితంతువులు, అనాథలకు సహాయం చేయడం దీని విధి. అందువల్ల జత-2 సరిగా సరిపోలింది.
- దివాన్-ఇ-ముస్తఖాజ్ అనేది అల్లావుద్దీన్ ఖిల్జీ స్థాపించిన రెవెన్యూ శాఖ. పన్నుల బకాయిలను రికవరీ చేయడం, రెవెన్యూ వసూలు చేసే అధికారులకు లెక్కలు చెప్పడం దీని విధి. అందువల్ల జత-3 సరిపోల లేదు.
- దివాన్-ఇ-అమీర్కోహి అనేది ముహమ్మద్ బిన్ తుగ్లక్ స్థాపించిన వ్యవసాయ శాఖ. భూమిని విస్తరించడం, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడం దీని పని. అందువల్ల జత-4 సరిపోలింది.

**29. కింది జతలను పరిగణించండి.**
1. అక్బర్ సమాధి - సికందా
2. జహంగీర్ సమాధి - షాహదారా
3. షేక్ సలీం చిస్తీ సమాధి - ఫతేపూర్ సిక్రీ
4. షేక్ నిజాముద్దీన్ ఔలియా సమాధి - అజ్మీర్

**పై జతల్లో ఎన్ని సరిగా సరిపోలలేదు?**
ఎ) ఒక జత బి) రెండు జతలు
సి) మూడు జతలు
డి) మొత్తం నాలుగు జతలు

**సమాధానం:** ఎ

**వివరణ:** షేక్ నిజాముద్దీన్ ఔలియా సమాధి అజ్మీర్‌లో లేదు. ఢిల్లీలో ఉంది. నిజాముద్దీన్ ఔలియా 1325లో మరణించాడు. అతన్ని గియాస్‌పూర్ (ఢిల్లీ)లో ఖననం చేశారు. ఆయన శిష్యుల్లో అమీర్ ఖుస్రో, హసన్ అహ్మద్ దేహ్లావి ప్రముఖులు. అందువల్ల 1, 2, 3 జతలు సరిగా సరిపోలాయి. అయితే జత-4 సరిపోల లేదు.

**30. కింది వారిలో ఎవరు రాజ్యాంగ మాన్యుస్క్రిప్ట్ పై జాతీయ చిహ్నమైన ‘అశోక సింహ రాజధాని’ని చిత్రించారు?**
ఎ) దీనానాథ్ భార్గవ బి) రాజా రవి వర్మ
సి) అవనీంద్రనాథ్ ఠాగూర్
డి) అమృతా షెర్గిల్ **సమాధానం:** ఎ

**వివరణ:** ‘లయన్ క్యాపిటల్ ఆఫ్ అశోక’ అనే జాతీయ చిహ్నాన్ని గీసి రాజ్యాంగ మాన్యుస్క్రిప్ట్ పేజీలను అలంకరించిన కళాకారుడు దీనానాథ్ భార్గవ. 89 సంవత్సరాల వయస్సులో 2016, డిసెంబర్ 24న ఇండోర్‌లో మరణించారు. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలోని ముల్తాయ్‌లో 1927, నవంబర్ 1న జన్మించాడు. భారత రాజ్యాంగ మాన్యుస్క్రిప్ట్ పేజీలను రూపొందించే సమూహంలోని ఒక కళాకారుడిగా భార్గవను ప్రముఖ చిత్రకారుడు నందలాల్ బోస్ (అప్పటి కళా భవన్ శాంతినికేతన్ ప్రిన్సిపాల్) ఎంపిక చేశాడు. ఆ సమయంలో భార్గవ శాంతినికేతన్‌లో ఫైన్‌ఆర్ట్స్‌లో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సును అభ్యసించాడు.

**31. కింది వాటిని పరిగణించండి.**
1) ఔరంగజేబు తర్వాత బలహీనమైన వారసులు
2) సమర్థులైన కమాండర్ల కొరత
3) సైనిక సంస్కరణలు లేకపోవడం
4) కొత్త సాంకేతికత లేకపోవడం
5) అంతర్గత తిరుగుబాట్లు
6) పర్షియన్ దండయాత్ర

**మొఘల్ సామ్రాజ్యం పతనానికి పై వాటిలో ఎన్ని కారణాలున్నాయి?**
ఎ) మూడు బి) నాలుగు
సి) ఐదు డి) మొత్తం ఆరు

**సమాధానం:** డి

**వివరణ:** ఔరంగజేబు కాలంలోనే క్షీణత ప్రక్రియ ప్రారంభమైంది. అతని బలహీన వారసుల వల్ల ఈ పరిస్థితి దిగజారిపోయింది. పదే పదే జరుగుతున్న వారసత్వ యుద్ధాల వల్ల పరిస్థితి మరింత దిగజారింది. సమర్థులైన కమాండర్ల కొరత కారణంగా మొఘల్ సైన్యం బలహీనపడింది. సైనిక సంస్కరణలు లేవు. కొత్త సాంకేతికత లేదు. మొఘల్ సైనిక శక్తి ఈ బలహీనత అంతర్గత తిరుగుబాట్లను ప్రోత్సహించింది. విదేశీ దండయాత్రలను ఆహ్వానించింది. శివాజీ ఆధ్వర్యంలోని మరాఠాలు, ఔరంగజేబు సామ్రాజ్య పాలనను పదే పదే సవాలు చేశారు. అతని మరణానంతరం మరాఠా దోపిడీలు పెరిగాయి. 1738లో వారు ఢిల్లీ శివారు ప్రాంతాలను కూడా దోచుకున్నారు. దీని తర్వాత 1738-39లో నాదిర్ షా ఆధ్వర్యంలో పర్షియన్ దండయాత్ర, ఢిల్లీని కొల్లగొట్టడంతో సామ్రాజ్య ప్రతిష్టకు భంగం వాటిల్లింది. కోలుకున్న అనంతరం 1748లో మొదటి అఫ్గాన్ దండయాత్రను తిప్పికొట్టారు.

**వివరణాత్మక సమాధానాలతో**
(అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### సనత్‌నగర్ ఈఎస్ఐసీలో...

**హైదరాబాద్ సనత్‌నగర్‌లోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులు:** సీనియర్ రెసిడెంట్, జూనియర్ కన్సల్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్, జూనియర్ స్పెషలిస్ట్ తదితరాలు
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** నవంబర్ 18, 19, 20,21, 22
- **వెబ్‌సైట్:** www.esic.gov.in

### ఐటీబీపీలో....

**ఇండో-టిబెటన్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 27
- **పోస్టులు:** అసిస్టెంట్ సర్జన్ (అసిస్టెంట్ కమాండెంట్/వెటర్నరీ)
- **అర్హతలు, ఎంపిక తదితరాలు** వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** తర్వాత వెల్లడిస్తారు
- **వెబ్‌సైట్:** https://recruitment.itbppolice.nic.in

### సాయ్‌లో...

**ఢిల్లీలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 50
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్
- **అర్హతలు:** వేర్వేరు పోస్టులకు వేర్వేరు అర్హతలు ఉన్నాయి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 30
- **వెబ్‌సైట్:** http ://sportsauthorityofindia. nic.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్ ప్రత్యేకం : కెమిస్ట్రీ, చరిత్ర బిట్స్ కోసం కోడ్‌ను స్కాన్ చేయండి.

# గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2024లో భారత్ ర్యాంకు?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

1. ఆసియా పవర్ ఇండెక్స్ 2024 ఎడిషన్ ప్రకారం అత్యంత శక్తిమంతమైన అణు దేశాల జాబితాలో భారతదేశ స్థానం?
1) 1 2) 2 3) 3 4) 4
2. హౌస్ ఆఫ్ లార్డ్స్ యూకే పార్లమెంటులో ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ప్రెస్టీజ్ అవార్డును ఏ సినీ నటుడికి అందించారు?
1) అమితాబ్ బచ్చన్ 2) వినోద్ బచ్చన్
3) ప్రభాస్ 4) జూ.ఎన్టీఆర్
3. న్యూఢిల్లీలో పార్లమెంటు 10వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించనున్నవారు?
1) ఓం బిర్లా 2) రాజ్‌నాథ్‌సింగ్
3) జయశంకర్ 4) నరేంద్ర మోదీ
4. విపరీతమైన పంట నష్టాన్ని కలిగిస్తున్న నీల్‌గాయ్, అడవి పందులను చంపడానికి ఆమోదం తెలిపిన రాష్ట్రం?
1) ఏపీ 2) బీహార్
3) హర్యానా 4) తెలంగాణ



5. ఎక్సర్‌సైజ్ ఈస్టర్న్ బ్రిడ్జ్ 7 అనేది ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఏ దేశానికి మధ్య జరిగిన ఉమ్మడి సైనిక వ్యాయామం?
1) ఒమన్ 2) ఈజిప్ట్
3) ఖతార్ 4) యూఏఈ
6. ఇటీవల కేంద్రం దేశంలోనే ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపిక చేసిన బ్యావర్ జిల్లా ఏ రాష్ట్రంలో ఉంది?
1) జార్ఖండ్ 2) గుజరాత్
3) ఉత్తరాఖండ్ 4) రాజస్థాన్

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 1 | 4. 2 |
| 5. 1 | 6. 4 | | |

1. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు నియమితులయ్యారు?
1) జస్టిస్ మన్మోహన్ 2) జస్టిస్ రాజీవ్
3) జస్టిస్ ఇంద్రప్రసన్న
4) జస్టిస్ సురేశ్
2. 2024, అక్టోబర్ 14 నుంచి 24 వరకు వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీని ఏ దేశం నిర్వహిస్తుంది?
1) భారత్ 2) జపాన్
3) యూఎస్ఏ 4) ఫ్రాన్స్
3. 2024, సెప్టెంబర్ 28న భగత్‌సింగ్ ఎన్నో జయంతి?
1) 118 2) 117
3) 110 4) 123
4. బిల్లులకు ఆమోదం ఇవ్వడంలో గవర్నర్ జాప్యంపై ఏ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది?
1) మణిపూర్ 2) నాగాలాండ్
3) కేరళ 4) తెలంగాణ
5. జనాభా కార్యకలాపాల కోసం ఐక్యరాజ్య సమితి నిధి ప్రకారం 2050 నాటికి దేశంలో వృద్ధాప్య జనాభా ఎంత శాతం అవుతుంది?
1) 50 2) 60 3) 20 4) 45
6. ‘పిత్ర పక్ష మేళా’ ఈవెంట్‌ని ఏ రాష్ట్రం నిర్వహించింది?
1) మణిపూర్ 2) త్రిపుర
3) బీహార్ 4) అసోం
7. ఏ దేశ సైన్యం కొత్త ఇమేజింగ్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది?
1) అఫ్గానిస్థాన్ 2) ఇరాన్
3) రష్యా 4) అమెరికా
8. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో మళ్లీ చేరాలని కోరుతున్న దేశం?
1) అఫ్గానిస్థాన్ 2) ఇరాన్
3) రష్యా 4) భారత్
9. పశ్చిమ కనుమల్లోని ముఖ్యమైన పర్యావరణ ప్రాంతాలను రక్షించడానికి రూపొందించిన కస్తూరి రంగన్ కమిటీ నివేదికను తిరస్కరించాలని ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది?
1) త్రిపుర 2) బీహార్
3) తమిళనాడు 4) కర్ణాటక
10. షిగేరు ఇషిబా ఏ దేశానికి ప్రధానమంత్రి అయ్యారు?



1) చైనా 2) జపాన్
3) శ్రీలంక 4) ఇండోనేషియా
11. మంగోలియాలోని ఉలాన్‌బాటర్‌లో జరిగిన స్నూకర్ ఫైనల్‌లో తన తొలి ఐబీఎస్ఎఫ్ వరల్డ్ 6 రెడ్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) కమల్ చావ్లా
2) మల్‌కీత్ సింగ్
3) విద్యా పిల్లై 4) కీర్తన
12. భూమి సమీపానికి రానున్న ‘మినీ మూన్’ అనే చిన్న గ్రహశకలానికి నాసా శాస్త్రవేత్తలు ఏ పేరును సూచించారు?
1) పీటీ5 2) పీటీ6
3) సీటీ6 4) బీటీ5
13. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ దేశంలో పర్యాటక అనుభవాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రారంభించిన నూతన కార్యక్రమం?
1) పర్యతన్ మిత్ర 2) పర్యతన్ దిది
3) 1 సరైనది
4) 1, 2 సరైనవి
14. ఆక్సిజన్ బర్డ్ పార్కు (అమృత్ మహోత్సవ్ పార్కు)ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఎక్కడ ప్రారంభించారు?
1) కేరళ 2) మహారాష్ట్ర
3) బీహార్ 4) గోవా
15. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఏ దేశంతో ఆర్థిక సహకారాన్ని పెంపొందించడానికి ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేసింది?
1) ఉజ్బెకిస్థాన్ 2) రష్యా
3) మాల్దీవులు 4) మొరాకో

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 1 | 3. 2 | 4. 3 |
| 5. 2 | 6. 3 | 7. 2 | 8. 3 |
| 9. 4 | 10. 2 | 11.1 | 12.1 |
| 13. 4 | 14. 2 | 15.1 | |

1. అంతర్జాతీయ అనువాద దినోత్సవం ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
1) సెప్టెంబర్ 30 2) సెప్టెంబర్ 27
3) సెప్టెంబర్ 25 4) సెప్టెంబర్ 28
2. ప్రపంచ రేబిస్ డే, లూయిస్ పాశ్చర్ మరణం జ్ఞాపకార్థంగా ఏ రోజును జరుపుకొంటారు?
1) ఆగస్టు 11 2) సెప్టెంబర్ 28
3) జూలై 20 4) అక్టోబర్ 2
3. భారత్ ఇటీవల ఏ దేశంతో 75 సంవత్సరాల దౌత్యాన్ని పూర్తి చేసుకుంది?
1) జపాన్ 2) ఫిన్లాండ్
3) ఐర్లాండ్ 4) ఇండోనేషియా
4. ‘బెస్ట్ హెరిటేజ్ టూరిజం విలేజ్ అవార్డు 2024’ అందుకున్న ఆండ్రో ఏ రాష్ట్రంలో ఉంది?
1) మణిపూర్ 2) నాగాలాండ్
3) అసోం 4) మిజోరం
5. భారతీయ కళా మహోత్సవ్ మొదటి ఎడిషన్ ఎక్కడ ప్రారంభించారు?
1) చెన్నై 2) భోపాల్
3) సికింద్రాబాద్ 4) కోచి
6. ఇటీవల వార్తల్లో వస్తున్న త్రిగోర్జెస్ డ్యామ్ చైనాలోని ఏ నదిపై ఉంది?
1) ఎల్లో నది 2) మికాంగ్ నది
3) యాంగ్‌ట్జె నది 4) పీరల్ నది
7. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏ సంస్థతో కలిసి క్లైమేట్ అండ్ హెల్త్ సొల్యూషన్స్ ఇండియా క్లైమేట్ అండ్ హెల్త్ సొల్యూషన్స్ ఇండియా కాంక్లేవ్‌ను ప్రారంభించింది?
1) ఏషియాన్ డెవలప్‌మెంట్ బ్యాంకు
2) ప్రపంచ బ్యాంకు
3) ఐఎంఎఫ్
4) యూఎన్‌వో
8. జీవితపుత్రిక ఉత్సవం దేశంలోని ఏ ప్రాంతంలో ప్రధానంగా జరుపుకొంటారు?
1) పశ్చిమ, దక్షిణ భారతం
2) ఉత్తర, దక్షిణ భారతం
3) మధ్య భారతం
4) పశ్చిమ కనుమలు
9. నాసా హైలైట్ చేసిన ‘కాల్డ్‌వెల్ 45’ అంటే ఏమిటి?
1) స్పైరల్ గెలాక్సీ 2) ఆస్టాయిడ్
3) బ్లాక్ హోల్ 4) ఎక్సో ప్లానెట్
10. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2024లో భారత్ ర్యాంకు?
1) 35 2) 36 3) 37 4) 39
11. స్థానిక అంబాసిడర్ల ద్వారా పర్యాటక అనుభవాలను పెంపొందించే లక్ష్యంతో పర్యతన్ మిత్ర, పర్యతన్ దిది కార్యక్రమాలను ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
1) మినిస్ట్రీ ఆఫ్ పవర్
2) మినిస్ట్రీ ఆఫ్ టూరిజమ్
3) ప్రసార మంత్రిత్వ శాఖ
4) గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ
12. సుమంత్ కథ్‌పాలియా మరో మూడేళ్ల కాలానికి ఏ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా మళ్లీ నియమితులయ్యారు?
1) హెచ్‌డీఎఫ్‌సీ
2) ఎస్‌బీఐ
3) ఎస్‌బీహెచ్ 4) పీఎన్‌బీ
13. 2024 సాస్త్ర రామానుజన్ ప్రైజ్ ఎవరికి ప్రదానం చేశారు?
1) విల్‌సావిన్ 2) యునాంగ్ టోంగ్
3) రర్జింగ్ జాంగ్
4) అలెగ్జాండర్ దున్
14. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం భారతదేశపు విదేశీ మారక నిల్వలు సెప్టెంబర్ 20 నాటికి రికార్డు స్థాయిలో ఎన్ని బిలియన్లకు చేరుకున్నాయి?
1) \$ 692.3 బిలియన్లు
2) \$ 600.4 బిలియన్లు
3) \$ 593.3 బిలియన్లు
4) \$ 492.3 బిలియన్లు
15. ఏ వ్యోమగామి ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ కోసం రెండోసారి కమాండ్ తీసుకోవడానికి నిర్ణయించింది?
1) కల్పనా చావ్లా
2) సునీత విలియమ్స్
3) శిరీష బండ్ల 4) రాజాచారి
16. వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ఏ నగరాల్లో డస్ట్ ఫ్రీ డ్రైవ్ ప్రారంభించారు?
1) గాజియాబాద్ 2) ఫరీదాబాద్
3) ఢిల్లీ 4) ముంబై
17. భారత వైమానిక దళం 92వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వాయువీర్ విజేత కార్ ర్యాలీ మొత్తం 7 వేల కి.మీ దూరం ఏ రెండు ప్రాంతాల నుంచి సాగుతుంది?
1) లేహ్ నుంచి షిల్లాంగ్
2) శ్రీనగర్ నుంచి గువాహటి
3) మనాలి నుంచి గ్యాంగ్‌టక్
4) లేహ్ నుంచి మనాలి




18. అత్యాధునిక పవర్ సొల్యూషన్‌లను ప్రదర్శించినందుకు యూపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2024లో బెస్ట్ డిస్‌ప్లే అవార్డుతో సత్కరించిన కంపెనీ ఏది?
1) ఎన్‌టీపీసీ లిమిటెడ్
2) పవర్ గ్రిడ్
3) టీహెచ్‌డీసీ ఇండియా లిమిటెడ్
4) ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్
19. ఐఐఎఫ్ఏ 2024లో ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డును ఎవరు అందుకున్నారు?
1) ప్రియదర్శన్ 2) అర్జున్
3) విక్రమ్ 4) నాని
20. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ద్వారా ఇప్పుడు బీసీసీఐ సెంటర్ ఆఫ్ అకాడమీ ఎక్కడ ప్రారంభించారు?
1) ముంబై 2) ఢిల్లీ
3) బెంగళూరు 4) కోల్‌కతా
21. బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక సమస్యల కారణంగా ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములను తిరిగి తీసుకురావడానికి 2024 సెప్టెంబర్ 28న ఏ కంపెనీ మిషన్‌ను ప్రారంభించింది?
1) బ్లూ ఆరిజన్ 2) స్పేస్-ఎక్స్
3) రాకెట్‌లాబ్ 4) నార్త్రోప్రొగ్రుమర్
22. కొత్త క్యాట్ ఫిష్ జాతి ఎక్సోస్టోమా సెంటిమోనోయే ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
1) నాగాలాండ్ 2) అసోం
3) మేఘాలయా 4) మణిపూర్
23. ది ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీకి అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ప్రముఖ వ్యక్తి ఎవరు?
1) శ్రేయమ్స్ కుమార్
2) విక్రమ్ సింగ్
3) శ్రేయస్ తిరువేరి 4) ఆదర్శగాంధీ
24. అల్జీమర్స్ వ్యాధిని నయం చేయడానికి నూతన విషరహిత అణువులను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
1) Agharkar research institute, Pune
2) IISC, Bangaluru
3) Aims, New delhi
4) Scientific and innovative research, Chennai
25. వాణిజ్య పారిశ్రామిక, సంస్థాగత కస్టమర్లకు సోలార్ ఫైనాన్సింగ్ అందించడానికి సోలెక్స్ ఎనర్జీ ఏ బ్యాంకుతో భాగస్వామ్యం కలిగి ఉంది?
1) హెచ్‌డీఎఫ్‌సీ 2) ఎస్బీఐ
3) ఐసీఐసీఐ 4) యాక్సిస్ బ్యాంకు
26. జపాన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ 2024లో భారత పారా బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎన్ని పతకాలు సాధించారు?
1) 20 2) 12
3) 24 4) 27
27 శ్రీలంక ఎ ని ఓడించి ఆరో ఐసీసీ పురుషుల టీ20 ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ 2024ను ఏ జట్టు గెలుచుకుంది?
1) అఫ్గానిస్థాన్ ఎ 2) పాకిస్థాన్
3) ఇండియా ఎ 4) ఆస్ట్రేలియా ఎ

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 2 | 3. 2 | 4. 1 |
| 5. 3 | 6. 3 | 7. 1 | 8. 2 |
| 9. 1 | 10. 4 | 11. 2 | 12. 3 |
| 13. 4 | 14. 1 | 15. 2 | 16. 3 |
| 17. 3 | 18. 3 | 19. 4 | 20. 3 |
| 21. 2 | 22. 1 | 23. 1 | 24. 1 |
| 25. 2 | 26. 3 | 27. 3 | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

